క్లుప్తంగా

విజయవంతం చేయండి

నేలకొండపల్లి: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా రాయల నాగేశ్వరరావు గురువారం హైదరాబాద్‌లో చేయనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ సేవాదళ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు అన్నారు. కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, యడవల్లి నాగరాజు పాల్గొన్నారు.

నేర చట్టాల అమలుపై జరిగే సెమినార్‌ను..

ఖమ్మంమయూరిసెంటర్: నూతనంగా తీసుకొచ్చిన మూడు నేర చట్టాలు అమలు, వాటి పర్యవసానాలు, ప్రమాదాలపై సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యాన ఈనెల 12న ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సెమినార్‌ను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.శిరోమణి సెమినార్‌ను ఉద్దేశించి మాట్లాడగా.. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు ములకలపల్లి లక్ష్మీనారాయణ, కె.శ్రీనివాస్, పీవైఎల్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి భారత్, మాస్‌లైన్ ఖమ్మం వన్‌టౌన్ నాయకులు బొల్లి కొమరయ్య, ఐతనబోయిన వెంకన్న, సిద్ధిరాల నాగయ్య, బొమ్మకంటి రమేష్, జాలాది లెనిన్, రామనాథం, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రవాణా శాఖ అధికారికి వినతి

ఖమ్మంమయూరిసెంటర్: భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 106(1)(2)లను రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యాన ఎంవీఐ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సెక్షన్‌తో ఆటో డ్రైవర్లకు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై.విక్రమ్, జిల్లా కార్యదర్శి జిల్లా ఉపేందర్, ఉపాధ్యక్షుడు రాందాస్, జిల్లా నాయకులు సాగరు, నాగేశ్వరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొండచిలువ హతం

నేలకొండపల్లి: మండలంలోని మంగాపురం తండాకు చెందిన ధరావత్ సుకు అనే రైతు బుధవారం పొలంలో పైపులైన్ పనులు చేస్తున్నాడు. పొలంలో గాడి తీస్తుండగా ముళ్ల పొదలలో ఒక్కసారిగా భారీ కొండచిలువ కనిపించింది. దీంతో చుట్టుపక్కల రైతులకు సమాచారం ఇచ్చి సుమారు 7 అడుగులు పొడవున్న కొండ చిలువను చంపేశారు.

నియామకం


సోమగాని ఎల్లారావు గౌడ్

ఖమ్మం మామిళ్లగూడెం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఇన్‌చార్జ్‌గా సోమగాని ఎల్లారావు గౌడ్ రెండో సారి నియమితులైనట్లు బుధవారం బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఖమ్మం జిల్లా రైతుల పక్షాన పోరాడి అనేక నిర్బంధాలు, అక్రమ కేసులు పెట్టినా రాజీలేని పోరాటం చేసిన వ్యక్తిగా పేరుంది. ఈ సందర్భంగా ఎల్లారావుగౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మరోసారి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి కేటాయించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: కాంగ్రెస్ అధిష్టానం వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఇవ్వాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామళ్ల సత్యనారాయణ, మాల మహానాడు అధికార ప్రతినిధి గొట్టెముక్కల శ్రీనివాస్‌లు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎంపీగా ఉండి గతంలో పార్లమెంట్‌లో తెలంగాణ కోసం కొట్లాడిన వారిలో వివేక్ కీలకంగా పనిచేశారని తెలిపారు. రెండు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ సీట్లను గెలిపించుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఈ సమావేశంలో వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ అధికారికి సన్మానం

నేలకొండపల్లి: ఖమ్మం జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయస్వామిని బుధవారం ఖమ్మంలో మండలానికి చెందిన రాష్ట్ర ఎస్సీ మత్స్య రైతు సంఘం అధ్యక్షుడు పెద్దపాక వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. జాతీయ చేపల రైతు దినోత్సవం సందర్భంగా ఆయనను సన్మానించినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కల్కి
వినోద	మన్‌జ్యా
సాయిరాం	కల్కి
ఆదిత్య	14(తెలుగు)
శ్రీనివాస	కల్కి

- ఖమ్మంవ్యవసాయం

పాలేరును అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా..

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


కూసుమంచి: ఈశ్వరమాధారం వద్ద వంతెనను ప్రారంభిస్తున్న మంత్రి, పక్కన సీపీ సునీల్‌దత్

కూసుమంచి/తిరుమలాయపాలెం: పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని, ఎన్నికల సమయాన ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలో రానున్న మూడేళ్లలోనే అర్హులకు ఇళ్లు నిర్మించి ఇస్తామని, విద్యుత్, తాగునీటి కొరత లేకుండా చూస్తామని, పెన్షన్లు, రేషన్‌కార్డులు, రూ.2లక్షల రుణమాఫీ కూడా త్వరలోనే అందిస్తామన్నారు. ప్రతీ గ్రామంలో సీసీ రహదారులు, డ్రెయిన్లు నిర్మిస్తామని, గత ప్రభుత్వం లాగా నాలుగు గోడల మధ్య నిర్ణయాలు తీసుకోకుండా ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈనేపథ్యాన కూసుమంచి మండలం ఈశ్వరమాధారం తాజా మాజీ గ్రామ సర్పంచ్ ఎరబోలు సూర్యనారాయణరెడ్డి తండ్రి మరణించగా కుటుంబసభ్యులను మంత్రి పరామర్శించారు. ఈకార్యక్రమాల్లో పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్‌నాయక్, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ, మాజీ ఎంపీపీలు రామసహాయం వెంకటరెడ్డి, మట్టె గురవయ్య, జూకూరి గోపాలరావు, ఎడవెల్లి ముత్తయ్య, నాయకులు మద్దినేని బేబీస్వర్ణకుమారి, రామసహాయం బాలకృష్టారెడ్డి, ఎండీ హఫీజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. అలాగే తిరుమలాయపాలెం మండలంలోని అజ్మీరతండా నుంచి రాకాసితండాకు వెళ్లేందుకు రూ.11 కోట్లతో చేపట్టిన బ్రిడ్జి కమ్ చెక్‌డ్యాంను ప్రారంభించి ఆకేరుపై మరిన్ని బ్రిడ్జిలు, చెక్‌డ్యామ్‌లు కట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆకేరు పక్కన భూములు ఉన్న రైతుల విజ్ఞప్తి మేరకు ఇరువైపులు రోడ్డు వేయాలని అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. రాకాసితండా నుండి డోర్నకల్ నియోజకవర్గం చిలకోయలపాడుకి కూడా బీటీ రహదారి నిర్మాణం చేపడతామని హామి ఇచ్చారు. రైతు అభిప్రాయ సేకరణ తొలి సదస్సు ఖమ్మం నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఎంపీపీ మంగీలాల్ అధ్యక్షతన జరిగిన సభలో జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, తహసీల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీఓ శేషాద్రి, నాయకులు చావా శివరామకృష్ణ, మద్ది మల్లారెడ్డి, కొప్పుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి నివాళి..

ఖమ్మంఅర్బన్: కాంగ్రెస్ నాయకుడు బోడా శ్రావణ్ తల్లి బుధవారం గుండెపోటుతో మృతి చెందగా.. నగరంలోని 8వ డివిజన్ గోపాలపురంలోని వారి నివాసానికి వెళ్లి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివ రామకృష్ణ, నాయకులు మద్ది కిషోర్ రెడ్డి, యువ గోపి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


ఆందోళన చేస్తున్న కార్మికులు, నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యాన బుధవారం కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ మేరకు మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, ఖమ్మం కార్పొరేషన్‌లో అక్రమ ప్రమోషన్లు నిలుపుదల చేయాలని, కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వాలని, డంపింగ్ యార్డ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆందోళన వద్దకు వచ్చిన మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌కుమార్ వారం రోజుల్లో సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా జినుకల శ్రీను అధ్యక్షతన నిర్వహించిన సభలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు సీనియారిటీ లేదా చదువు ఆధారంగా ప్రమోషన్లు కల్పించాలని, డంపింగ్ యార్డుకు రోడ్డును వెంటనే వేయించాలన్నారు. స్థానిక సమస్యలపై ఉన్నత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని పరిష్కరించాలని, లేని పక్షంలో తిరిగి ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దొడ్డా నరసింహారావు, వెంకటరమణ, పద్మ, విజయ, జల్లి శ్రీను, లాజర్, తురక నాగేశ్వరరావు, బుర్రి ఉపేందర్, సత్యం, కొరిపల్లి రవి, నాగేశ్వరరావు, బండారు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'సంకల్ప' సేవలు అభినందనీయం


నోట్‌బుక్స్, ఇతర సామగ్రి అందిస్తున్న సిద్ధార్థ విక్రమ్ సింగ్

ఖమ్మంవైద్యవిభాగం: తలసేమియా వ్యాధి సోకిన పిల్లల భవిష్యత్ కోసం సంకల్ప స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని అటవీశాఖాధికారి సిద్ధార్థ విక్రమ్‌సింగ్ అన్నారు. బుధవారం సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలోని సంస్థ కార్యాలయంలో తలసేమియా చిన్నారులకు బ్యాగ్‌లు, నోట్‌బుక్స్, మందులు, ఇతర సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసేమియా వ్యాధితో బాధపడే పిల్లలకు అండగా ఉండేలా కలెక్టర్, డీఎంహెచ్‌ఓలతో పాటు సింగరేణి వంటి కంపెనీలతో మాట్లాతానన్నారు. వ్యాధిగ్రస్తులను ఆటలు, పాటల పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. అటవీశాఖ తరఫున రక్తదాన శిబిరం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈమేరకు విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగ్‌లు, వాటర్ బాటిల్స్ వితరణ చేసిన భాగ్య, మమత, అనురాధలకు, సంస్థ బాధ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సిద్ధార్థ విక్రమ్‌సింగ్‌ను తలసేమియా చిన్నారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణమూర్తి, ఎఫ్ఆర్ఓ బెల్లం రాధిక, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవిచందర్, సభ్యులు ఉదయ్‌భాస్కర్, అనిత, ఉపేందర్,రాము తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ యర్రయ్య

నేలకొండపల్లి: అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను శర వేగంగా పూర్తి చేయాలని డీఆర్‌డీఓ ఏపీడీ శ్రీదేవి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేసి ముందుకుసాగాలని సూచించారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతీ మండలంలో 50 వేల మొక్కలు నాటేందుకు కార్యచరణ ను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, ఈజీఎస్ ఏపీఓ సునీత, ఈసీ శేషగిరిరావు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కరెంట్ కోత

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి 33/11 కేవీ సబ్‌స్టేషన్ నెహ్రూ నగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లకు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-5 ఏఈ ఆపరేషన్స్ ప్రభాకర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు జెడ్పీసెంటర్, వైరారోడ్, కిమ్స్ ఆస్పత్రి ఏరియా, బీకే బజార్, నిజాంపేట, సాయి మారుతీ ఆస్పత్రి ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. అలాగే నగరంలోని గాంధీచౌక్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ 11 కేవీ మోతీనగర్ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-1 ఏఈ ఆపరేషన్స్ ఎం.మౌలిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో దోబీవాడ, పీఎస్ఆర్ రోడ్, వీరాంజనేయ స్వామి టెంపుల్ రోడ్, గాంధీనగర్, గాంధీనగర్ స్కూల్ రోడ్, కొత్త సీతారాములు ఇంటి లైన్, పంపింగ్‌వెల్ రోడ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏఈలు కోరారు.

నేటి నుంచి గురుపౌర్ణమి వేడుకలు

ఖమ్మంగాంధీచౌక్: గురుపౌర్ణమి వేడుకలు గురువారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఆషాఢ శుద్ధ పౌర్ణమి నుంచి వేడుకలను ప్రారంభించి పదకొండు రోజుల పాటు నిర్వహించేందుకు జిల్లాలోని షిర్డీ సాయిబాబా మందిరాలు, ఆశ్రమాలు ముస్తాబయ్యాయి. ఈ ఉత్సవాల్లో సాయినాథునికి ప్రత్యేకంగా పంచామృతాలతో అభిషేకాలు, నగర సంకీర్తనలు, గ్రామోత్సవాలు, ఊరేగింపులు, కోలాట కార్యక్రమాలు వంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. 11 రోజుల పాటు శ్రీ సాయినాథుని మందిరాలు భక్తులతో కోలాహలంగా మారనున్నాయి.

ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

ఖమ్మంరూరల్: మండలంలోని మంగళగూడెం ఉన్నత పాఠశాలలో ఉద్యోగోన్నతి పొందిన లూర్దుమేరీ, నందియా, జి.పాపారావులను బుధవారం పాఠశాల ఆవరణలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ శ్యాంసన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఏ వృత్తికి లేని గౌరవం ఉపాధ్యాయ వృత్తికి ఉంటున్నందున ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. మండలంలో ఈ ఏడాది పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్, పోట్ల వెంకటప్పయ్య, వేముల దేవేంద్రమ్మ, ఉసికెల గురవయ్య, ఎండపల్లి రవి, పి.నాగిరెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం మండలంలో..

తిరుమలాయపాలెం: మండలంలోని తెట్టెలపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో పని చేసి ఉద్యోగొన్నతులపై వెళ్తున్న తెలుగు ఉపాధ్యాయుడు చిలివేరు ఉపేందర్, హిందీ ఉపాధ్యాయురాలు బి.లక్ష్మిలను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మంత్రిప్రగడ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బదిలీపై వెళ్లినా పాఠశాలలో కూడా మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా ఉండాలి

ఖమ్మం సహకారనగర్: ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా ఉండాలని కోరుతూ టీపీటీఎఫ్ బాధ్యులు జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఏవీ నాగేశ్వరరావు, ఎస్.విజయ్‌లు మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుడు పనిచేస్తున్న మండలంలోనే మొదట సర్దుబాటు చేయాలన్నారు. బదిలీల్లో తప్పుడు పాయింట్లతో బదిలీ అయిన ఉపాధ్యాయులపై చర్య తీసుకోవాలన్నారు. అన్ని సబ్జెక్టులకు పదోన్నతులు కల్పించినట్లుగానే భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరబాబు, వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం


వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న పువ్వాళ్ల దుర్గాప్రసాద్

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ బాలాజీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ప్రారంభించి మాట్లాడారు. మలకపేటలోని యశోద ఆస్పత్రి, ఖమ్మంలోని శరత్ మాక్స్ విజన్‌ఐ, అంకురా ఆస్పత్రుల ఆధ్వర్యాన గుండె పరీక్షలు, బీపీ, షుగర్, కంటి పరీక్షలు, చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్లు కమర్తపు మురళి, నరేంద్ర, ముస్తఫా, డివిజన్ అధ్యక్షుడు ఈదర నరేష్, డివిజన్ కార్యదర్శి యాసిన్, ఏలూరి శ్రీనివాసరావు, కృష్ణ, రాములు, సుమలత, లక్ష్మి, రాంబాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన వర్కర్ల ఆందోళన


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్లు

కామేపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం మధ్యాహ్న భోజన వర్కర్లు ఆందోళన చేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ.. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ సుధాకర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శ్రీనివాస్, సుగుణ, జయసుధ, గోవిందమ్మ, సుజాత, లక్ష్మి, అనసూర్య, భద్రమ్మ, సుశీల, రమాదేవి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ


నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఖమ్మంఅర్బన్: పేద విద్యార్థులను విద్యాపరంగా ప్రోత్సహించడం అందుకు తమ వంతు సహాయం చేయడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖాధికారి ఈ సోమశేఖరశర్మ పేర్కొన్నారు. బుధవారం వాసిరెడ్డి సేవా సమితి ఆధ్వర్యాన నగరంలోని ఎన్ఎస్‌సీ ప్రాథమిక పాఠశాలలో నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. అలాగే బాలాజీనగర్, గోపాలపురం ప్రాథమిక పాఠశాలలు, పట్టణ వీధి బాలల పాఠశాలలో నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమాలను ఎంఈఓ ఎం.శ్రీనివాస్‌తో కలిసి డీఈఓ ప్రారంభించారు. అనంతరం సంఘం నాయకులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వాసిరెడ్డి శంకరావు జ్ఞాపకార్థం కుమారుడు అనిల్ రూ.10వేల విలువైన పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు అందజేసినట్లు దాతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వెంకటేశ్వరరావు, రెజొనెన్స్ పాఠశాల అధినేత నాగేంద్రకుమార్, నాగేశ్వరరావు, రాధాకృష్ణ, రామసీత, భారతిరాణి, హెచ్‌ఎంలు పద్మజ, వెరోనిక, శ్రీనివాసరావు, కేతినేని శ్రీనివాసరావు, విరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ పాదయాత్ర


డ్రెయినేజీని పరిశీలిస్తున్న సీపీఐ బృందం

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బుధవారం నగరంలోని 29, 30 డివిజన్లలో సీపీఐ ఆధ్వర్యాన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ సలాం, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్ మాట్లాడుతూ.. ఇష్టం వచ్చినట్లు రోడ్లు తవ్వి కల్వర్టుగా మార్చి పనులు పూర్తి అవ్వకుండానే చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. ఈ డివిజన్లలో డ్రెయినేజీ అస్తవ్యస్తంగా ఉందని, కొన్ని పనులు పూర్తి చేయకుండా అరకొర పనులు చేశారన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ త్రీటౌన్ నాయకులు భూక్య రవీందర్, కందికొండ సాయి, తేజ లక్ష్మి, భూలక్ష్మి, పూర్ణచంద్రరావు, జగదీష్, వేముల వెంకన్న, వాసు, సూర్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

ఖమ్మంరూరల్: మండలంలోని పొన్నేకల్‌లో గల శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఐబీఎం కంపెనీ వారు నిర్వహించిన శిక్షణలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎం.శ్రీధర్ మాట్లాడుతూ..యువతకు కావాల్సిన అన్ని రకాల ఉపాధి, నైపుణ్యాల అభివృద్ధికి సహకారం అందించడానికి కళాశాల యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీవిద్య, సాయిగీతిక తదితరులు పాల్గొన్నారు.

'ఎస్‌బీఐటీ' విద్యార్థులకు ఉద్యోగాలు

ఖమ్మం సహకారనగర్: ఇటీవల తమ కళాశాలలో ఓ ప్రైవేట్ కంపెనీ నిర్వహించిన ప్లేస్‌మెంట్స్‌లో ఇంజనీరింగ్ చదువుతున్న తమ కళాశాలకు చెందిన 11మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఎస్‌బీఐటీ చైర్మన్ జి.కృష్ణ తెలిపారు. బుధవారం కళాశాలలో విద్యార్థులను అభినందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు శ్రీనివాసరావు, శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు, ఎన్.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో సెంట్రింగ్ షీట్ల దొంగలు

ఖమ్మంఅర్బన్: భవన నిర్మాణంలో ఉపయోగించే ఇనుప సెంట్రింగ్ షీట్లను చోరీ చేసిన ముగ్గురిని పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన నగరంలోని బల్లేపల్లిలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. బల్లేపల్లిలో నిర్మాణంలో ఉన్న ఓ భవనం వద్ద మిగిలిన సెంట్రింగ్ షీట్లను మంగళవారం రాత్రి చోరీకి గురయ్యాయి. మరుసటి రోజు అవి చోరీకి గురైనట్లు గుర్తించిన భవన నిర్మాణ కార్మికులు వారికి అందిన సమాచారం మేరకు ఓ నివాసం వద్దకు వెళ్లి చూడగా.. ఆటోలోకి ఎక్కిస్తున్న కనిపించారు. దీంతో ఆ ముగ్గురిని పట్టుకుని ఖమ్మం అర్బన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు మాత్రం ఎలాంటి కేసు నమోదు కాలేదన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నేలకొండపల్లి: గంజాయి విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు మధు డిమాండ్ చేశారు. మండలంలోని అనాసాగారంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నాగార్జున, భార్గవ్, పులకేసి, పవన్, కళ్యాణ్, నాగేంద్రబాబు, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పలువురు వక్తలు కొనియాడారు. ఆమేరకు బుధవారం పలు ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు మొక్కలు విరివిగా నాటారు. అనంతరం మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్


ఖమ్మంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొక్క నాటుతున్న ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్


తిరుమలాయపాలెం: పిండిప్రోలు కళాశాలలో..